క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



గండేడ్: బీఆర్‌ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నట్లు జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సలకర్‌పేట్ రూ.5లక్షలు, జక్కులపల్లిలో రూ.10లక్షల ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, జక్కులపల్లి సర్పంచ్ కాంతామణి, రైతుబంధు అధ్యక్షుడు గోపాల్, మాజీ సర్పంచ్ రామలింగం, నాయకులు బాలరాజు, వెంకట్‌రెడ్డి, బీమయ్య, దస్తయ్య పాల్గొన్నారు.

బట్టోనిపల్లితండాలో పూజలు



నవాబుపేట: మండలంలోని బట్టోనిపల్లితండాలో ఆంజనేయ స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు శనివారం నిర్వహించారు. సర్పంచ్ మాన్యానాయక్ ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో చంద్రునాయక్, తారాసింగ్, బజ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లు, కార్యదర్శులకు సన్మానం



చిన్నచింతకుంట: మండలంలోని 16 ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపిక కావడంతో శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వరి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ప్రత్యేకాధికారి శ్రీనివాసులు, తహసీల్దార్ సువర్ణరాజు, ఎంపీఓ అనీల్, ఎస్ఐ భాగ్యలక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

దేవరకద్ర రూరల్: మండలంలోని గుడిబండ, కౌకుంట్ల, గోపన్‌పల్లి గ్రామాలు వివిధ విభాగాల్లో జిల్లా స్థాయికి ఎంపిక కాగా, శనివారం మంత్రి శ్రీనివాస్ గౌడ్, కలెక్టర్ రవినాయక్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. మండల స్థాయిలో బస్వాపూర్, బస్వాయపల్లి, దేవరకద్ర, గురకొండ, ఇస్రంపల్లి, జీన్గురాల, లక్ష్మీపల్లి, నాగారం పేరూర్, నార్లోనికుంట్ల, పెద్దగోప్లాపూర్ ఎంపికైనట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు.

పాదయాత్రకు మద్దతు

బాలానగర్: ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేపట్టిన పాదయాత్ర శనివారం మండల కేంద్రానికి చేరుకోగా, మాదిగలు వారికి స్వాగతం పలికారు. ఈనెల 5న గద్వాల జిల్లాలో చేపట్టిన ఎమ్మార్పీఎస్ పాదయాత్ర శనివారం బాలానగర్ చేరుకుంది. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వెంటనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే ఏప్రిల్ 3న రాష్ట్ర బీజేపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, 4న హైదరాబాద్ బెంగుళూర్ జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. విష్ణువర్ధన్, వినోద్, నాగేష్, నర్సింహులు, రాజునాయక్ పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం

దేవరకద్ర రూరల్: కౌకుంట్లకు చెందిన రంగన్న వారం రోజుల కిందట విద్యుత్ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న తోటి విద్యుత్ సిబ్బంది అందరూ కలిసి రూ.83వేలను పోగుచేసి శనివారం బాధితుడికి అందజేశారు.

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పట్టణంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండాలని, అలాగే అభివృద్ధిని వివరించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం స్థానిక మంత్రి ఫామ్‌హౌస్‌లో బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గలంలోని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించడంపై ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలన్నారు. ఈ ప్రాంతం రూపురేఖలు మార్చేసేలా అమరాన్ లిథియం గిరాసెల్ పరిశ్రమ వస్తుందని తెలిపారు. అభివృద్ధిని ఓర్వలేని ప్రతి పక్షపార్టీలు కాలుష్యం పేరిట కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఐటీ పార్క్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి నాయకులు, కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ నర్సిములు, వైస్ చైర్మన్ గణేష్, ముడా చైర్మన్ వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి..

హన్వాడ: రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల రెండో వార్షికోత్సవాన్ని నిర్వహించారు. మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాల్‌రాజు, జెడ్పీటీసీ విజయనిర్మల, సర్పంచ్ రేవతి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కోయిల్‌కొండ: మండలంలోని కోత్లాబాద్‌లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రాజేంద్రప్రసాద్‌గౌడ్ సోదరుడు డీలర్ వెంకట్రాములు అనారోగ్యం కారణంగా మృతిచెందాడు. శనివారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు.

బీజేపీ, కాంగ్రెస్ చేసిందేమీ లేదు

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల: ఎన్నికల సమయం ఆసన్నమైందని, ప్రతిపక్ష పార్టీలు గందరగోళం సృష్టించే పరిస్థితి నుంచి నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. శనివారం స్థానిక చంద్రగార్డెన్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని గుర్తుచేశారు. 50ఏళ్ల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణాను అన్ని రకాలుగా దగా చేసిందని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణాకు నిధులు ఇవ్వకుండా అభివృద్ధికి అడ్డుపడుతుందని ఆరోపించారు. తెలంగాణ నుంచి బీజేపీకి చెందిన నలుగురు ఎంపీలు, కేంద్ర మంత్రి ఉన్నా రాష్ట్రానికి ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదని ధ్వజమెత్తారు. జడ్చర్లకు మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన ఎర్రశేఖర్ చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇళ్లు కొనుగోలు చేయడం తరువాత అమ్ముకుపోవడం ఆయనకు పరిపాటేనని ఎద్దేవా చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం కేసీఆర్ చేపట్టిన అనేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా చర్చ జరుపాలని తెలిపారు. తాగునీరు, విద్యుత్ తదితర అనేక సమస్యల పరిష్కారానికి సంబంధించిన అంశాలను చర్చించాలన్నారు. పాలమూరు ఎత్తిపోతలతో జిల్లా సస్యశ్యామలం అవుతుందని అన్నారు. ఆత్మీయ సమ్మేళనాలకు కుటుంబ సభ్యులతో హాజరు కావాలని, ఇష్టాగోష్టిగా అనేక అంశాలపై చర్చించి ప్రజలను మరింత జాగృతం చేయాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో సాధించిన మెజార్టీకి రెట్టింపు మెజార్టీ సాధించేందుకు నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను తెలపాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మార్కెట్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

జనచైతన్యయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మిడ్జిల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన జన చైతన్యయాత్ర వాల్‌పోస్టర్‌ను శనివారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకుడు తెలుగు సత్తయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నిర్వహించ తలపెట్టిన జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మధు, చెన్నయ్య, యాదయ్య, అచ్చలయ్య, శ్యామ్, నారన్‌రెడ్డి, లాలమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ: సీపీఎం ఆధ్వర్యంలో జన చైతన్యయాత్ర వాల్‌పోస్టర్‌ను శనివారం మండలంలోని మునిమోక్షంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు, సీఐటీయూ రాష్ట్ర నాయకుడు కిల్లెగోపాల్, నాయకులు లక్ష్మయ్య, బాలయ్య, వెంకటయ్య, ఆనందం, శ్రీను పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా రామునాయక్

కోయిల్‌కొండ: జాతీయ సమాచార హక్కు చట్టం పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడిగా కేశ్వాపూర్ రామునాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎంపిక చేసిన జిల్లా అధ్యక్షుడు ఆబుకర్, కన్వీనర్ సలీంలకు కృతజ్ఞతలు తెలిపారు.

తైబజార్ వేలం

కోయిల్‌కొండ: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీఓ శ్రీదేవి ఆధ్వర్యంలో శనివారం 2023–24 సంవత్సరానికి గాను తైబజార్ వేలంపాట నిర్వహించారు. గ్రామానికి చెందిన ఇమ్రాన్‌ఖాన్ రూ.6లక్షల 51వేలకు తైబజార్‌ను దక్కించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్, నాయకులు జగన్‌గౌడ్, మనోజ్, గౌస్, రామస్వామి, నాగరాజు, నర్సిములు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సంత వేలం వాయిదా

దేవరకద్ర: స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని తైబజార్ కూరగాయల సంత వేలం వాయిదా పడింది. వేలంలో ఎవరూ పాల్గొనకపోవడంతో మరోసారి వాయిదా పడింది. తిరిగి సోమవారం ఉదయం 10గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తైబజార్ వేలం నిర్వహించనున్నట్లు ఈఓ సీత్యానాయక్ తెలిపారు.

కోడే దూడల విక్రయం..

మండలంలోని చిన్నరాజమూర్ ఆంజనేయ స్వామికి భక్తులు సమర్పించిన కోడే దూడలకు శనివారం వేలం వేశారు. ఆలయం వద్ద జరిగిన వేలంలో 27 కోడే దూడలకు రూ.లక్షా 46, 200ల ఆదాయం వచ్చింది. వేలంలో దేవస్థానం ఈఓ ప్రసాద్, చైర్మన్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

దాడులను అరికట్టాలి

హన్వాడ: మహిళలపై దాడుల నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని మహిళా సమస్యల పరిష్కారం కోసం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ బక్క శ్రీనివాసులుకు అందజేశారు. కార్యక్రమంలో టీవీవీయూ మండల అధ్యక్షురాలు సుజాత, రాష్ట్ర మహిళా కార్యదర్శి వెంకటేశ్వరమ్మ, జిల్లా కార్యదర్శి స్వాతి, సలీమాబేగం, జాంగీర్‌బీ, లక్ష్మి, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



భూత్పూర్: మండలంలోని పోతులమడుగు అనుబంధ గ్రామమైన గోపన్నపల్లిలో శనివారం ఆంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి గ్రామస్తులు మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ధ్వజస్తంభం, బొడ్రాయిలకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో యాదవ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు మనిమోని సత్యనారాయణ, చైర్మన్ బస్వరాజ్ గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షుడు నర్సింహులు గౌడ్, ముడా డైరెక్టర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్లు బాగు చేయండి

అడ్డాకుల: మూసాపేట మండలం దాసర్‌పల్లి నుంచి అనుబంధ గ్రామమైన చెన్నంపల్లి వరకు ప్రస్తుతం ఉన్న బీటీరోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. దాసర్‌పల్లి దాటిన తర్వాత చెరువు కట్టపై ఉన్న బీటీ రోడ్డుపై గుంతలు ఉన్నాయి. రోడ్డుపై కంకర తేలడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. చెరువు కట్ట తర్వాత చెన్నంపల్లి వరకు అక్కడక్కడా రోడ్డుపై ఇలాగే గుంతలు ఏర్పడ్డాయి. అధికారులు స్పందించి బీటీరోడ్డును బాగు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



చెన్నంపల్లి గ్రామాల మధ్యన బీటీరోడ్డుపై ఏర్పడిన గుంతలు

సేవలను మరింత విస్తరిస్తాం



గొడుగులు అందజేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలో శనివారం వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. క్రిస్టియన్‌పల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వెయ్యి లీటర్ల సామర్థ్యం గల వాటర్‌ట్యాంక్‌ను వితరణ చేశారు. నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి కుట్టుమిషన్, ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట, న్యూటౌన్‌లోని వీధి వ్యాపారులకు ఎండవేడిమి దృష్ట్యా ఉచితంగా గొడుగులు అందజేశారు. అదే విధంగా పలువురు నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ స్వాతి కొంపల్, వాసవీ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి వినోద్, కోశాధికారి రాము, వనితా క్లబ్ అధ్యక్షురాలు శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి రాధిక, కోశాధికారి లావణ్య, రామేశ్వర, రాఘవేందర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాలతో ఆరోగ్యానికి మేలు



తిమ్మాయిపల్లి తండాలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ జ్యోతి

మహబూబ్‌నగర్ రూరల్: చిరు ధాన్యాలతో ఆరోగ్యానికి మేలని ఐసీడీఎస్ మహబూబ్‌నగర్ అర్బన్ ప్రాజెక్టు అధికారులు ప్రచారం చేస్తున్నారు. శనివారం మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని బోయపల్లి సెక్టార్ అంగన్‌వాడీ కేంద్రం–2లో పోషకాహార అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ కె.రాజేశ్వరి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, పిల్లలు చిరుధాన్యాల భోజనం తీసుకుంటే వారిలో పెరుగుదల, ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. ప్రతిఒక్కరూ ఇంటి వద్ద కూడా చిరు ధాన్యాలతో వంట చేసుకోవాలని కోరారు. మన పూర్వీకులు ఎక్కువగా జొన్నలతో పాటు ఈ చిరు ధాన్యాలను (సామలు, కొర్రలు) తినేవారని, అనాడు వారు సంపూర్ణ ఆరోగ్యంగా, బలంగా ఉండటానికి ఈ చిరు ధాన్యాలు తినడమే కారణమని వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మోతీలాల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.అరుణ పాల్గొన్నారు.

కోటకదిరలో..

చిరుధాన్యాలను తీసుకుంటే ఆరోగ్యకరమైన జీవితం సొంతమవుతుందని కోటకదిర సర్పంచ్ మల్లు రమ్య అన్నారు. పోషణ్ పక్వాడలో భాగంగా శనివారం మండలంలోని కోటకదిరలో చిరు ధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సరితరాణి పాల్గొన్నారు.

అడ్డాకుల: చిన్నపిల్లలకు చిరుధాన్యాలు ఎంతో మేలు చేస్తాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం పోషణపక్షం కార్యక్రమాలను నిర్వహించారు. అడ్డాకుల, తిమ్మాయిపల్లి, తండా, కాటవరం తదితర కేంద్రాల్లో చిరు ధాన్యాల గురించి అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఉమా, పారిజాత, రేణుక, మణెమ్మ, కల్పన, చంద్రమ్మ, శ్రీదేవి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీపై అనర్హత వేటు అప్రజాస్వామికం



భూత్పూర్‌లో పీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

స్టేషన్ మహబూబ్‌నగర్: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కుట్రపూరితంగా రాహుల్‌గాంధీపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చి అదానీతో కలిసి దేశాన్ని దోచేస్తున్నారని, ఈ విషయాన్ని రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో ప్రశ్నించడం వల్లే అనర్హత వేటు వేశారని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్రకు ప్రజల నుంచి విశేషమైన మద్దతు లభించిందని, ఇది చూసి ఓర్వలేకే రాహుల్‌ను కట్టడి చేస్తున్నారన్నారు. సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, నాయకులు వసంత, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్‌యాదవ్, సీజే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయటం అప్రజాస్వామ్యమని మాజీ ఎమ్మెల్యే ఎం.చంద్రశేఖర్ అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో మండల అధ్యక్షుడు బూర్ల వెంకటయ్య, మాజీ సర్పంచ్ వెంకటేశం, నాయకులు కోళ్లకృష్ణ పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం..

రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కేంద్ర కాల రాస్తుందని ఆరోపించారు.

భూత్పూర్: పట్టణంలోని చౌరస్తాలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సాధిక్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాములు, గోవర్ధన్ గౌడ్, విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల అభ్యున్నతికి పోరాడుదాం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జనాభాలో సగభాగం ఉన్న ముదిరాజ్‌లను తక్కువ చేసి చూస్తే సహించమని ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండీడ్ నర్సిములు అన్నారు. శనివారం స్థానిక గాయత్రి ఫంక్షన్ హాల్‌లో ముదిరాజ్ జర్నలిస్టు కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా ఆశన్న, గౌరవ సలహాదారునిగా శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులుగా రఘు, బాబయ్య, ఆంజనేయులు, దస్తయ్య, సహాయ కార్యదర్శులుగా శేఖర్, ఆంజనేయులు, రాంకొండ, కోశాధికారిగా వెంకటేశ్, కార్యవర్గ సభ్యులుగా నర్సింహా, శివప్రసాద్, జయపాల్, చెన్నయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో అశోక్, పరిపూర్ణం, ప్రభాకర్, మోహన్‌దాస్, గోపాల్, గోవర్ధన్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే ఉపాధి హామీ పథకం



ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ప్రదీప్‌కుమార్‌గౌడ్

చిన్నచింతకుంట: కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే ఉపాధి హామీ పథకం అమల్లోకి వచ్చిందని టీపీసీసీ కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని అల్లీపురం, కురుమూర్తి గ్రామాల్లో హాథ్ సే హాథ్ జోడోయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకం చేపట్టిందని, ఎంతో మంది పేద ప్రజలకు ఉపాధి కల్పించిందన్నారు.

ఘనంగా రిషి పాఠశాల వార్షికోత్సవం



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని న్యూరిషి పాఠశాల 17వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నతంగా చదవాలని అన్నారు. అనంతరం ఎన్‌సీఈఆర్‌టీ మెంబర్ ప్రొఫెసర్ పి.మురళిమనోహర్ మాట్లాడుతూ శ్రద్ధతో చదివి నైపుణ్యాలు దేశవ్యాప్తంగా తెలిసేలా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో అడ్వొకేట్ మనోహర్‌రెడ్డి, కరస్పాండెంట్ పూజిత, పాఠశాల డైరెక్టర్లు శిరీష, ప్రవీణ్‌కుమార్, సుశాంత్, చంద్రకళ వెంకట్, సలహాదారు వెంకటయ్య, ప్రిన్సిపాళ్లు రామకృష్ణ, మల్లికార్జున్, వైస్ ప్రిన్సిపాల్ పార్వతీశం పాల్గొన్నారు.

PLOT NO:	SY NO'S:	EXTENT IN SQ YDS	EXTENT IN SQ MTS
44	57/A, 57/2A, 54/A, 54/B, 57/1B, 54/C, 54/D, 54/E, 45/2, 46/A, 46/B & 46/D, 46, 46/C	484.25	404.83
48		360.00	300.96
49		156.33	130.69
50		188.66	157.71
51		160.11	133.85
52		156.22	130.59
53		157.00	131.25
54		191.23	159.86
96		242.22	202.49
	TOTAL EXTENT	2096.02	1752.27

In "GREEN COUNTY" Situated at of AMISTHAPUR Village, BHOOTHPUR Mandal, Mahaboobnagar District. Registration District Mahaboobnagar, Sub District Jadcherla. And Bounded by:-

PLOT NO:	NORTH	SOUTH	EAST	WEST
44	PLOT NO: 43	OTHERS LAND	PLOT NO: 40 & 41	40'-0" WIDE ROAD
48	EXISTING PLOTS	40'-0" WIDE ROAD	PLOT NO: 49	OTHERS LAND
49	EXISTING PLOTS	40'-0" WIDE ROAD	PLOT NO: 50	PLOT NO: 48
50	EXISTING PLOTS	40'-0" WIDE ROAD	PLOT NO: 51	PLOT NO: 49
51	EXISTING PLOTS	40'-0" WIDE ROAD	PLOT NO: 52	PLOT NO: 50
52	EXISTING PLOTS	40'-0" WIDE ROAD	PLOT NO: 53	PLOT NO: 51
53	EXISTING PLOTS	40'-0" WIDE ROAD	PLOT NO: 54	PLOT NO: 52
54	EXISTING PLOTS	40'-0" WIDE ROAD	PLOT NO: 55	PLOT NO: 53
96	PLOT NO: 100 & 101	33'-0" WIDE ROAD	OTHERS LAND	PLOT NO: 97

And acquired through Regd. Sale Deed No. 3473/2023, dated 21.03.2023 from 1. SMT. K SANDHYA W/o SRI. K BHASKAR REDDY and 2. SRI. GANGAPURAM NAGESHWAR REDDY, S/o. G. Malla Reddy Represented by DAGPA Holder M/S.GIRIDHARI CONSTRUCTIONS., represented by its General Manager Finance > SRI M. NARAYANA REDDY S/O M.CHENNA REDDY duly registered at SRO Jadcherla Mandal, Mahaboobnagar District

COLLATERAL SECURITY PROPERTY: ITEM NO.II:-
Property belongs to M/S.Giridhari Constructions, represented by its General Manager Finance Sri M. Narayana Reddy S/o M.Chenna Reddy.

SCHEDULE OF PROPERTY

PLOT NO:	SY NO'S:	EXTENT IN SQ YDS	EXTENT IN SQ MTS
212	57/A, 57/2A, 54/A, 54/B, 57/1B, 54/C, 54/D, 54/E, 45/2, 46/A, 46/B & 46/D, 46, 46/C.	343.38	287.06
214		759.00	634.52
	TOTAL EXTENT	1102.38	921.58

In "GREEN COUNTY" Situated at of AMISTHAPUR Village, BHOOTHPUR Mandal, Mahaboobnagar District. Registration District: Mahaboobnagar, Sub District: Jadcherla and bounded by :-

PLOT NO:	NORTH	SOUTH	EAST	WEST
212	PLOT NO: 214	40'-0" WIDE ROAD	PLOT NO: 213	OWNERS LAND
214	OWNERS LAND	PLOT NO: 212	40'-0" WIDE ROAD	OTHERS LAND